క్లుప్తంగా

పనులలో వేగం పెంచాలి

కడప కార్పొరేషన్: కడప నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. మంగళవారం స్థానిక అన్నమయ్య సర్కిల్, క్రిష్ణా సర్కిల్, గోకుల్ లాడ్జి, దేవునికడప రోడ్డు, అల్మాస్‌పేట ప్రాంతాల్లో పర్యటించి పెండింగ్‌లో ఉన్న పనుల గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కూటమి మేనిఫెస్టోలో వైద్యానికి మొండిచేయి

కడప కార్పొరేషన్: టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోలో వైద్య రంగానికి మొండిచేయి చూపారని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డా. శివానాయక్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టోలో ఆరోగ్యశ్రీ, నూతన మెడికల్ కళాశాలలు, వైద్యుల నియామకాలు, 108, 104, విలేజ్ క్లీనిక్‌లు వంటి వాటిపై ప్రస్తావనే లేదన్నారు. దీన్ని బట్టి కూటమి అధికారంలోకి వస్తే ఈ సౌకర్యాలన్నీ ప్రజలకు అందే అవకాశం లేదన్నారు.

ఘన సన్మానం



కడప అర్బన్: జిల్లా కోర్టులో గత 33 సంవత్సరాలుగా సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన షాహిదాబేగంను న్యాయశాఖ ఉద్యోగులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సెకండ్ ఏడీఎం కోర్టు జడ్జి కె. భార్గవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు డి. భాస్కర్, ఎం. నారపురెడ్డి, వి.నాగరాజు, ఎం. శ్రీనివాసులు, గుప్తా, కృష్ణమూర్తి, జె. కృష్ణప్రసాద్, ఎస్. అహ్మద్‌బాషా తదితరుల ఆధ్వర్యంలో సూపరింటెండెంట్‌ను సన్మానించారు.

పెండ్లిమర్రి..
వసతులన్నీ సమకూరి..



పెండ్లిమర్రి మండలంలోని చౌటపల్లె నుంచి పాతసంగటిపల్లెకు వెళ్లే మార్గంలో తారు రోడ్డు

పెండ్లిమర్రి మండలం అభివృద్ధి పథంలో నడుస్తోంది. పల్లెల్లో ప్రగతి పరుగు లెత్తుతోంది. లింకు రోడ్లతో మారుమూల గ్రామాలకు సైతం తారు రోడ్లు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడంతో ప్రజల చెంతకే పాలన వచ్చింది. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుతున్నాయి. తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కార మార్గాలు చూపారు. గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టి మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దారు.
– పెండ్లిమర్రి

ప్రజల చెంతకే పాలన



గ్రామాల్లో ప్రతి రెండు వేల జనాభాకు గ్రామ సచివాలయం ఏర్పాటు చేయడంతో ప్రజల చెంతకే పాలన వచ్చింది. మండలంలో 19 గ్రామ పంచాయితీలకు గాను 16 సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఒక్కొక్క గ్రామ సచివాలయానికి రూ. 43.60 లక్షలు ఖర్చు చేశారు. మండలంలో అన్ని గ్రామ సచివాలయ నిర్మాణాలు పూర్తి అయ్యి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.

మెరుగైన వైద్య సేవలు



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసింది. గతంలో మండలానికి రెండు ఆరోగ్య ఉప కేంద్రాలు ఉండేవి. ప్రస్తుతం రెండు ఆరోగ్య ఉప కేంద్రాలతో పాటు 14 విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఒకొక్క క్లీనిక్‌కు రూ. 18లక్షలు నిధులు మంజూరు చేశారు. దీంతో పల్లెల్లో మెరుగైన వైద్యం అందుతోంది.

మారుమూల గ్రామాలకు మహర్దశ

లింకు రోడ్లతో మారు మూల గ్రామాలకు మహర్దశ వచ్చింది. మండలంలోని చౌటపల్లె గ్రామం నుంచి వయా కోనాపల్లె, పాతసంగటిపల్లె గ్రామాల మీదుగా 10 కిలో మీటర్లు రూ.6కోట్లతో తారు రోడ్డు నిర్మాణం పూర్తియింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– మాచునూరు హరిజనవాడ నుంచి వయా ఏరాసుపల్లె, చెన్నంరాజుపల్లె, వెల్లటూరు మీదుగా రూ.3.50 కోట్లతో తారు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇది పూర్తి అయితే లింకు రోడ్లతో మారు మూల గ్రామాలకు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది.

పెండ్లిమర్రి మండలం ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలు

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	చేకూరిన లబ్ధి రూ. కోట్లల్లో
అమ్మ ఒడి	5,141	23.69
జగనన్న విద్యాదీవెన	3,680	11.94
జగనన్న వసతి దీవెన	2,797	5.3
రైతు భరోసా	7,870	39.05
క్రాప్ ఇన్సూరెన్స్	4,824	17.96
సున్నా వడ్డీ పంట రుణాలు	4,105	23.40
ఇన్‌పుట్ సబ్సిడీ	4,759	69.53
వైఎస్సార్ పెన్షన్ కానుక	7,596	72.47
వైఎస్సార్ చేయూత	2,090	9.7
ఆసరా	7,916	72.47
సున్నా వడ్డీ	9,571	72.47
కాపు నేస్తం	75	0.37
ఈబీసీ నేస్తం	1,501	0.41
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	2,804	10.31
వైఎస్సార్ ఆరోగ్య భరోసా	1,567	1.05
హౌసింగ్ (డీబీటీ)	590	0.77
వైఎస్సార్ బీమా	103	1.66
వాహన మిత్ర	543	1.43
జగనన్న చేదోడు	467	0.97
కోవిడ్ అసిస్ట్	11,912	11.91
జగనన్న తోడు (వడ్డీ)	875	0.43

పొలతలకు నూతన శోభ

పొలతల క్షేత్రానికి దేవాదాయశాఖ, టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.7 కోట్లు నిధులు మంజురయ్యాయి. ఈ నిధులతో కొన్ని పనులు పూర్తయ్యాయి. మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. పొలతలలో అక్కదేవతల గుడి రూ.1కోటి, బండెన్నస్వామి గుడి రూ.18 లక్షలు, పుట్ట ఆంజనేయస్వామి గుడి రూ.22 లక్షలతో నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. రాజగోపురం నిర్మాణంకు రూ.2 కోట్లు, ప్రధాన ఆలయం ముందు ప్రాకారం పొడిగింపునకు రూ.1.4 కోట్లు నిధులు విడుదల చేశారు. ఈ పనులు జరుగుతున్నాయి.



నిరీక్షణ ఫలించింది

మండలంలోని మిన్నయ్యగారిపల్లె, బారెడ్డిపల్లె గ్రామాల ప్రజలు వర్షం వస్తే వాగు దాటాలంటే చాలా ఇబ్బందులు పడేవారు. వర్షం వస్తే ఆరోజు విద్యార్థులు పాఠశాలకు, కళాశాలకు వెళ్లలేని పరిస్థితి. ఎన్నో ఏళ్ల నుంచి పాలకులకు పలుమార్లు విన్నవించినా స్పందించలేదు. ఈ ప్రభుత్వంలో రూ.35 లక్షల వ్యయంతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. పనులు కూడా పూర్తి అయ్యాయి. రెండు గ్రామాల ప్రజల కల నేరవేరింది. ప్రజలు సంతోషంగా ఉన్నారు.



తాగు నీటి సమస్యలకు చెక్

పెండ్లిమర్రి మండలంలో సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ ద్వారా రూ. 5కోట్ల వ్యయంతో రంపతాడు గ్రామం నుంచి చెర్లోపల్లె గ్రామం వరకు పైప్‌లైన్, ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు, సంపులు ఏర్పాటు చేశారు. మండలంలోని ఎగువపల్లె, రంపతాడు, మమ్ముసిద్దుపల్లె, రాళ్లపల్లె, కాండ్లోపల్లె, కొండారెడ్డిపల్లె, గోపులాపురం, వెల్లటూరు గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంక్‌లు ఏర్పాటు చేశారు. పెండ్లిమర్రి వద్ద సంపు ఏర్పాటు చేశారు. ఈపథకం ద్వారా తాగు నీటికి శాశ్వత పరిష్కారం లభించింది.



ఆర్బీకేలతో అన్నదాతలకు వెన్నుదన్ను

రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుతున్నాయి. గత ప్రభుత్వంలో రైతులు విత్తనాలు, ఎరువుల కోసం మండల వ్యవసాయ కార్యాలయం వద్ద తెల్లవారుజామునుంచే క్యూలో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఆ అవసరం లేదు. 16 రైతు భరోసా కేంద్రాలు అందుబాటులోకి తీసుకవచ్చారు. వాటి ద్వారా రైతులకు సకాలంలో సేవలు అందుతున్నాయి.



ఊపందుకున్న ప్రచారం

కడప కార్పొరేషన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచింది. మంగళవారం ఉదయం 3వ డివిజన్‌లోని రామాంజనేయపురం, యానాది కాలనీ, ఎస్టీ కాలనీ ప్రాంతాల్లో, సాయంత్రం 18వ డివిజన్‌లోని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి మేనిఫెస్టో ఒట్టి బూటకమన్నారు. బాబును నమ్మి ఓట్లేస్తే నట్టేట ముని గినట్టేనని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, 3వ డివిజన్ ఇన్‌చార్జి సుదర్శన్‌రెడ్డి, బాలకొండయ్య, గోపాలక్రిష్ణ, ఏ. బాలక్రిష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, తిలక్‌నగర్ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, సీహెచ్ వినోద్, బండి ప్రసాద్, సునీత, పాల్గొన్నారు.

జగనన్న మళ్లీ రావాలి– మేయర్

భావితరాల భవిష్యత్ బంగారు మయం కావాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు కె. సురేష్ బాబు అన్నారు. 12వ డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు అమ లు చేయలేని హామీలిస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ చేయగలిగేవి మాత్రమే చెప్తున్నారని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. 12వ డివిజన్ కార్పొరేటర్ సానపురెడ్డి శివకోటిరెడ్డి, సీహెచ్ వినోద్, మదన్‌మోహన్‌రెడ్డి, బండి ఉమ, ఆర్‌వీ రమణ, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలి– ఎమ్మెల్సీ

సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్ అన్నారు. 48వ డివిజన్ ఆచారి కాలనీ, రామాంజనేయ నగర్‌లలో ప్రచారం నిర్వహించారు.

– స్థానిక 27వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ గల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఇలియాస్, ఎన్ఆర్ఐలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కో ఆప్షన్ సభ్యులు జహీర్, వైఎస్సార్‌సీపీ కువైట్ కో కన్వీనర్ హుస్సేన్, ఎన్ఆర్ఐలు బాబు బాయ్ పాల్గొన్నారు.

– 20వ డివిజన్‌లో కార్పొరేటర్ వై. మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏపీహెచ్‌బీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

– ఎర్రముక్కపల్లెలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ హరీంద్రనాథ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తుమ్మలకుంట శివశంకర్‌లు ప్రచారం నిర్వహించారు. తోటక్రిష్ణ, శివప్రసాద్, నాగేంద్ర, శ్రీరాములు, రామక్రిష్ణ, పత్తిరాజేశ్వరి, ఉమామహేశ్వరి, స్వర్ణకుమారి, మల్లీశ్వరి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి


చింతకొమ్మదిన్నె: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి


కడప కార్పొరేషన్: కడప నగరం 3వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

చింతకొమ్మదిన్నె : సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం చింతకొమ్మదిన్నెలో వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు ఊటుకూరు వైఎస్ఆర్ సర్కిల్ నుంచి చింతకొమ్మదిన్నె కు భారీ బైక్ ర్యాలీ ఏర్పాటు చేసి గజమాలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం వారు రోడ్ షో నిర్వహించి, ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులమైన తమను ఆశీర్వదించి ఓటు వేయాలని వారు కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో అందించని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి వైస్ జగన్ అందిస్తున్నారని తెలిపారు. మూడు దఫాలుగా ముఖ్యమంత్రిగా పని చేసిన నారా చంద్రబాబు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పి. నరేన్ రామాంజుల రెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, మండల కన్వీనర్ గూడ ప్రభాకర్ రెడ్డి, జేపీసీ చైర్మన్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కో కన్వీనర్ కళా యాదవ్, మండల ఉపాధ్యక్షులు గజ్జల సుధాకర్ రెడ్డి, ఏపీ ఈడిగ కార్పోరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, కార్పొరేటర్ గుత్తిరెడ్డి చంద్రహాస్ రెడ్డి, 16వ డివిజన్ ఇంచార్జ్ నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీలు ప్రసాద్ రెడ్డి, నారాయణరెడ్డి, నాగరాజు, వెంకట్ రెడ్డి, సర్పంచులు మల్లికార్జున యాదవ్, సురేంద్ర రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు సుంకేసుల సిద్దయ్య, లక్ష్మి రెడ్డి, గంగమ్మ దేవస్థాన చైర్మన్ పి బి విశ్వనాథరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నూరు : ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కోడలు నవ్యతేజ రెడ్డి మంగళవారం చెన్నూరులోని శివాలయం వీధి, పార్కు వీధి, బ్రాహ్మణ వీధి లలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. తన మామ రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డిలను గెలిపించాలని కోరారు.
– చిన్నమాచుపల్లెలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ జీఎస్ భాస్కర్ రెడ్డి , శ్రీలక్ష్మి, పుత్త వేణుగోపాల్ రెడ్డి ,బుజ్జి రెడ్డి, చంటి, శ్రీను, శివ, సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ముండ్లపల్లెలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ అధ్యక్షులు పులి సునీల్ కుమార్, డాక్టర్ నూరి పర్వీన్, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ దిలీప్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ జి ఎస్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ఆర్ వి ఎస్ ఆర్, రామ సుబ్బారెడ్డి, ఆర్ ఎస్ ఆర్, ముదిరెడ్డి సుబ్బా రెడ్డి, శ్రీలక్ష్మి, మోహన్ రెడ్డి, , సిద్ధవటం హరి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, జేపీసీ కన్వీనర్లు నిరంజన్ రెడ్డి, ఆరవేటి శ్రీనివాసులు, మెడికల్ రవి రెడ్డి, గుమ్మల సాయికుమార్ రెడ్డి, తోట లక్ష్మీనారాయణ, నాగార్జున, నీలం శ్రీనివాసులు రెడ్డి, టి ఎన్ చంద్ర రెడ్డి, , సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, మైనార్టీ నాయకులు అన్వర్ భాష, మునీర్ అహ్మద్, జుమన్, అబ్దుల్ రబ్, వారిష్, హస్రత్ పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

కమలాపురం: అర్హత ఉన్న పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుమార్తె, అల్లుడు డాక్టర్ రమ్యతారెడ్డి, డా. విజయ్ భాస్కర్ రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం కమలాపురం మండల పరిధిలోని విభరాపురం, సి.గోపులాపురం గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, ఎంపీపీ గండి భారతి, నారపురెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రిజ్వాన్, బాల చంద్ర, మల్లికార్జున రెడ్డి, సునీల్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, శివరాం, పుల్లారెడ్డి, గంగాధర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నిఖిల్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, జిలానీ బాషా, షావలి, సురేష్, హీరామియ్యా, మోనార్క్, క్రిష్ణారెడ్డి, రాజారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

వీరపునాయునిపల్లె: కడప పట్టణంలోని వైద్యులు డాక్టర్ నూరూ ఫరీ మంగళవారం మండలంలోని నేలతిమ్మాయపల్లెలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, సర్పంచులు విజయ్‌కుమార్ యాదవ్, సురేంద్రకుమార్ యాదవ్, ఎంపీటీసీ గంగాధర, మాజీ ఎంపీపీ వీరయ్యయాదవ్, స్థానిక నాయకులు రహంతుల్లా, ప్రతాప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


కమలాపురం: విభరాపురంలో ప్రచారం చేస్తున్న డా.రమ్యతారెడ్డి, డా.విజయ్ భాస్కర్ రెడ్డి


కడప కార్పొరేషన్: శ్రీనగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న మేయర్ సురేష్ బాబు


వీరపునాయునిపల్లె: నేలతిమ్మాయపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ నూరూ ఫరీ


చెన్నూరు: శివాలయం వీధిలో ప్రచారం నిర్వహిస్తున్న నవ్యతేజరెడ్డి, ఇతర నాయకులు

పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనే రావాలి

వల్లూరు: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఆర్‌టీసీ రాష్ట్ర ఛైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. వల్లూరు మండల పరిధిలోని దుగ్గాయపల్లె, పాపాఘ్ని నగర్, ధర్మాపురం కాలనీ, వెంకటాపురం వీవర్స్ కాలనీ, పెద్దపుత్త గ్రామాలలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డి, డీసీసీబీ మాజీ ఛైర్మెన్ అనిల్ కుమార్‌రెడ్డిలతో కలిసి వారు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రజలు వారికి అడుగడుగునా ఘనంగా స్వాగతం పలికారు. వారు ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, స్థానిక నేతలు మాజీ జడ్పీటీసీ పచ్చారు వెంకటేసు, శంకర్ రెడ్డి, రామ సిద్దారెడ్డి, సుబ్బారెడ్డి, నరసింహ, క్రిష్ణయ్య, బాలాజీ, పోలు శేఖర్ రెడ్డి, ఆర్‌వీ రాఘవరెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, మునీంద్రారెడ్డి, క్రిష్ణారెడ్డి, బాబురెడ్డి, చంద్రారెడ్డి, వెంకట శివారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, చిన్న సుబ్బిరెడ్డి, నడిపి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దుగ్గాయపల్లెలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, రాజోలు వీరారెడ్డి


వెంకటాపురం వీవర్స్ కాలనీలో ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, అనీల్ కుమార్ రెడ్డి


20వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ వై మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి


21వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ మున్సిపల్ ఛైర్మెన్ హరీంద్రనాథ్, తుమ్మలకుంట శివశంకర్ తదితరులు



27వ డివిజన్ గౌసనగర్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ గల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఇలియాస్